నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి [redacted]


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై...
# ప్రత్యేక దృష్టి..!

- అధికారులంతా ఎన్నికల నియమావళికి లోబడి పనిచేయాలి.
- ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు.
- నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి.
- విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు.
- పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతిరోజూ గ్రామాలను సందర్శించాలి.
- ముందస్తు ప్రణాళికతోనే ప్రశాంతంగా ఎన్నికలు.

### : సిపి అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఎన్నికల విధులు విధానాలు ఎన్ఫోర్స్మెంట్ వర్క్, పటిష్టమైన బందోబస్తు, క్రిటికల్, నార్మల్, పోలింగ్ కేంద్రాలు తదితర వాటిపై మంగళ వారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల వేల ప్రజల్లో నమ్మకాన్ని ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్రని వహించాలన్నారు. ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి పోలీసుల విధులను గురించి వివరిస్తూ పోలింగ్ ముందు సమయం ఎన్నికల షెడ్యూల్లో ప్రకటించినప్పటి నుండి మనమందరము ఎన్నికల కమిషన్ కింద పని చేస్తున్నామని గుర్తెరిగి పనిచేయాలని సూచించారు.

వివరాలు 3లో







## డిగ్రీ కళాశాలలో కలెక్టర్

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్.





వివరాలు 5లో

## గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంట్ ఎన్నికలు -2024 ఎన్నికల నియమావళి అమలులో భాగంగా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల తనిఖీలలో పట్టుబడిన నగదును విడిపించుకోవడానికి ఈ గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. 50 వేల రూపాయలకు పైగా నగదు తీసుకు వెళ్ళేటప్పుడు సంబంధిత ధ్రువపత్రాలు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు. తనిఖీలలో పది లక్షలకు పైగా పట్టుపడితే ఐటీ శాఖకు సమాచారం అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రీవెన్సెస్ కమిటీ,సంగారెడ్డి జిల్లా అధికారుల పేర్లు - మొబైల్ నెంబర్లు,జ్యోతి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, డి.ఆర్.డి.ఏ. సంగారెడ్డి 9281487272,బాలశౌరి,జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి, సంగారెడ్డి 6300614057,వి,నర్సింహాచారి,డివిజనల్ సబ్ ట్రెజరీ అధికారి జహీరాబాద్ 77799934149 కావున ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉత్పన్నమయినచో పైన పేర్కొనబడిన అధికారులను సంప్రదించగలరు.

## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్,

### ప్రజావాణి కార్యక్రమానికి 73 అర్జీలు

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు. ధరణి భూ సమస్యల గురించి 33,పెన్షన్ కోసం 4 ,ఉపాధి, 3ఇతర సమస్యల గురించి 33 మంది నుంచి అర్జీలు స్వీకరించమని, తెలిపారు.వివిధ సమస్యలపై ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ డిఆర్ఓ పద్మశ్రీ ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తూప్రాన్ మండల
# సర్వసభ్య సమావేశం

### మండల వైస్ ఎంపీపీ శరణ్య రెడ్డి



వివరాలు 8లో

# మిలాగ్రో నెక్స్ట్-జెన్ రోబోటిక్ క్లీనర్లను ఆవిష్కరించింది

## 2.0 లిడార్ నావిగేషన్ టెక్నాలజీ ప్రీమియం గ్రేడ్ బ్యాటరీలు వంటి 'అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉన్నాయి



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ :అమెజాన్ మిలాగ్రో వెబ్సైట్ ద్వారా కొనుగోలు చేయండి మిలాగ్రోలో ,మా కస్టమర్ల జీవితాలను మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను అభివృఎద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నామని మిలాగ్రో హ్యూమనైక్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ గుప్తా అన్నారు.మా కొత్త బ్లాక్ క్యాట్ 23,ఐ మ్యాప్14 ,23 బ్లాక్ శ్రేణులతో, మేము అధునాతన రోబోటిక్స్, కృఎత్రిమ మేధస్సు యొక్క శక్తిని ఫ్లోర్ క్లీనింగ్కు తీసుకువస్తున్నామన్నారు. ఈ ఉత్పత్తులు అత్యుత్తమ శుభ్రపరిచే పనితీరును అందించడమే కాకుండా అసమాన మైన సౌలభ్యం స్మార్ట్ హోమ్ ఇంటిగ్రేషన్ను అందిస్తాయి. మేము భారతదేశంలో రోబోటిక్ విప్లవంలో ముందంజలో ఉన్నందుకు గర్వపడుతు న్నామనీ తెలిపారు. ఆటోమేషన్కు సాధికారత కల్పించడం, మా వినియోగదారులను ప్రాపంచిక పనుల నుండి విముక్తి చేయడం. కొత్త మిలాగ్రో రోబోటిక్ ఫ్లోర్ క్లీనింగ్ శ్రేణులు కంపెనీ స్వంత ప్లాట్ఫారమ్ ., అమెజాన్, ఆఫ్లైన్లో క్రోమా రిటైల్ స్టోర్ల ద్వారా ఆన్లైన్లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి. భారతదేశంలోని అన్ని ప్రధాన నగరా ల్లో విస్తారమైన పంపిణీ నెట్వర్క్. దేశవ్యాప్తంగా 100 సర్వీస్ సెంటర్లతో, మిలాగ్రో అసాధారణమైన కస్టమర్ సపోర్ట్ అమ్మకాల తర్వాత సేవలను అందించడానికి కట్టుబడి ఉంది అని తెలిపారు
మిలాగ్రో హ్యూమనైక్, భారతదేశంలోని వినియోగదారుల రోబోటిక్స్ యొక్క స్వదేశీ బ్రాండ్, దాని సరికొత్త రోబోటిక్ ఫ్లోర్ క్లీనింగ్ సొల్యూషన్లను ప్రారంభించింది. ఐమ్యాప్ 23 బ్లాక్, ఐ మ్యాప్14, బ్లాక్ క్యాట్ 23..ఈ అత్యాధునిక ఉత్పత్తులు ఇంటెలిజెంట్ నావిగేషన్ స్మార్ట్ హోమ్ ఇంటిగ్రేషన్తో అత్యుత్తమ క్లీనింగ్ పనితీరును మిళితం చేస్తాయి. వినియోగదారు లకు ఫ్లోర్ క్లీనింగ్లో కొత్త స్థాయి పరిశుభ్రత, సౌలభ్యం సామర్థ్యాన్ని అందిస్తాయి. ఈ రోబోలు అన్నీ యాజమాన్య మిలాగ్రో సాఫ్ట్వేర్ అర్టి2 అర్
-రియల్ టైమ్ టెర్రైన్ రికగ్నిషన్ టెక్నాలజీతో అమర్చబడి ఉంటుంది అని తెలిపారు.



ఐ మ్యాప్ 23: ది అల్టిమేట్ రోబోటిక్ క్లీనింగ్ సొల్యూషన్ ఫ్లాగ్షిప్ సెల్ఫ్ క్లీనింగ్ ఐ మ్యాప్ 23 బ్లాక్ శ్రేణి, ఛ49,900 నుండి ధర మొత్తం హ్యాండ్స్ ఫ్రీ క్లీనింగ్ అనుభవాన్ని అందిస్తుంది. 4 లీటర్ల అతిపెద్ద డిస్పోజబుల్ డస్బిన్ బ్లాక్తో 70 రోజుల కంటే ఎక్కువ హ్యాండ్స్ ఫ్రీ క్లీనింగ్ను అందిస్తోంది. అల్టిమేట్ రోబోటిక్ 6వ సెన్స్ క్లీనింగ్ టెక్నాలజీతో. ఎలక్ట్రానిక్ వాటర్ ట్యాంక్తో ఈ పూర్తిగాస్వతంత్ర స్వీయ-నావిగేటింగ్ రోబోట్ 5 అంతస్తుల మ్యాప్ లను నిల్వ చేయగలదు, బహుళ అంతస్తులు, ప్రాంతాలలో అతుకులు లేకుండా శుభ్రపరచడాన్ని అనుమతిస్తుంది. అమెజాన్ మిలాగ్రో వెబ్సైట్ ద్వారా కొనుగోలు చేయండి. మిలాగ్రో బ్లాక్ క్యాట్ 23 రేంజ్: స్మార్ట్ క్లీనింగ్, సింప్లిఫైడ్ సరసమైన ధర రూ.16,990 ఆపై, బ్లాక్ క్యాట్ 23 శ్రేణి తాజా బ్లాక్ క్యాట్ -23 మోడల్ను కలిగి ఉంది. అధునాతన గైరోమ్యాపింగ్ టెక్నాలజీని ఉపయోగించి, ఈ రోబోటిక్ వాక్యూమ్ క్లీనర్ యాప్లో రియల్ టైమ్ క్లీనింగ్ ప్రోగ్రెస్ను చూపుతుంది 310 ఎంఎల్ ఎలక్ట్రానిక్ కంట్రోల్డ్ వాటర్ ట్యాంక్తో పూర్తి వెట్ మాపింగ్ సామర్థ్యాలను అందిస్తుంది. 2700 పిఎ చూషణ శక్తితో కూడిన జపనీస్ బ్రష్లెస్ మోటార్తో ఆధారితం, బ్లాక్యాట్-23 అసాధారణమైన శుభ్రపరిచే పనితీరును అందిస్తుంది, ధూళి, దుమ్ము పెంపుడు జుట్టును సులభంగా తీయడం. దాని 2600 ఎంఎఎచ్ శక్తివంతమైన బ్యాటరీ, బహుళ శుభ్రపరిచే మోడ్లు తెలివైన రోబోటిక్ 6వ సెన్స్తో 2 గంటల వరకు నాన్స్టాప్ రన్టైమ్ తో, ఈ రోబోటిక్ క్లీనర్ అవాంతరాలు లేని శుభ్రపరిచే అనుభవాన్ని అందిస్తుంది.

# యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదే

### - భగత్ సింగ్ కలలుగన్న అవినీతి,దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృషి చేయాలి

### - ఛాయా దేవి,సీపీఐ. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి



హైదరాబాద్ మేజర్ న్యూస్(సిటీ ప్రతినిధి): యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదేనని, భగత్ సింగ్ కలలుగన్న అవినీతి,దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృఎషి చేయాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు ఛాయా దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.
ఈ సందర్భంగా సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో ఎన్నో క్రీడలు అంతరించి పోతున్నాయని వాటిని గుర్తించి కాపాడాల్సిన బాధ్యత పాలకులదేనని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలోనే పోరాడి వీరమరణం పొందారని అటువంటి భగత్ ఆశయ సాధన లో నేటి యువత పాటుపడాలని వారు అన్నారు. భగత్ కలలుగన్న అవినీతి, అక్రమాలు, దోపిడీ లేని సమసమాజ స్థాపనకు నేటి యువత నడుం బిగించాలని వారు ఉద్ఘాటించారు. కానీ నేడు దేశంలో అవినీతి, అక్రమాలతో కూడిన రాజకీయాలు సమాజాన్ని, రాజ్యాంగ వ్యవస్థ లను ధ్వంసం చేసేలా ఉన్నాయని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తులు మాత్రమే అనేలా అపహాస్యం చేసేలా ఉన్నాయని, సేవ చేయాలనే యువత ఆలోచనలను నేటి పాలకులు కుతంత్రాలతో నాశనం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులలో ఆర్థిక అరాచకాలు,నేరాలు చేసిన వారే ఉన్నారని ఇది మన దేశ భవిష్యత్ కు పెను ప్రమాదమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలోజు లక్ష్మణ్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్, కళ్యాణ్, అనిల్, మహేష్, లతో పాటు 12జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడుగా ఎండి మౌలానా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మోయిజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మోయిజ్ మౌలానను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ను సత్కరించిన జి.ఎస్.ఐ. ఎంప్లాయిూస్ యూనియన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃజాతీయ ఏస్సీ కమీషన్ సభ్యులుగా వడ్డేపల్లి రాంచదర్ను కేంద్ర ప్రభుత్వంను నియమించిన నేపథ్యంలో నగరానికి విచ్చేసిన వడ్డేపల్లి రాంచందర్ను డైరెక్టర్ నేషనల్ కమీషనర్ కార్యాలయంలో ఆల్ ఇండియా జియోలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏస్సీ,ఎస్టీ ఎంప్లాయిూస్ వెల్ఫేర్ అసోసియేషన్ సదరన్ రీజియన్ చైర్మన్ ఆదర్ల మహేష్, రీజినల్ సెక్రెటకి మధిర సత్యనారాయణల ప్రతినిధి బృందంకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు బి. ఆనంద్కుమార్,బి.లింగ్య,ఆర్.అరుణ్కుమార్,ఎన్.టి. బాబు, విట్టల్,నేషన ల్ కమీషన్ డైరెక్టర్ సునీల్కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జితేందర్రెడ్డికి మంతెన శ్రీనివాసరాజా అభినందనలు

### -స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన 'నలంద' విద్యాసంస్థల చైర్మన్



వెంగళరావునగర్, మేజర్న్యూస్: తెలంగాణ ప్రభుత్వ క్రీడల సలహాదారుగా, న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైనందుకు సీనియర్ రాజకీయ నాయకులు జితేందర్రెడ్డికి 'నలంద' విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాసరాజా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా జితేందర్రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాసరాజాతోపాటు పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ హరిహర క్షేత్రంలో 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం డిఫెన్స్ కాలనీలో వున్న శ్రీ హరిహర క్షేత్ర ఆయ్యప్ప స్వామి దేవాలయం నేటి నుంచి 24 బుధవారం వరకు నిర్వహించే 13వ వార్షిక బ్రహ్మోత్సవ ఉత్సవాల కు ఆలయం విద్యుత్ దీపాలతో ముస్తాబైంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి కృఎపకు పాత్రులు కావాలని దేవాలయ వ్యవస్థాపకులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మదుసుదన్ రెడ్డి కోరారు. హంపీ పీఠాధిపతి విరూపాక్ష విధ్యాభారతి స్వామి పర్యవేక్షణలో 13యేళ్ళ క్రితం నిర్మాణానికి శ్రీ కారం చుట్టుకొని దినదినాభి వృఎద్ధి చెందుతూ నేడు భక్తుల అయ్యప్ప స్వామి శరణుఘోషతో విరాజిల్లుతుంది. పూజలో పాల్గొనే దంపతులు సాంప్రదాయ దుస్తులను దరించవచ్చని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై...

# ప్రత్యేక దృష్టి..!

మొదటిపేజీ తరువాయి...



పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని చెప్పారు. పోలీసులు శాంతిభద్రతలు కాపాడడం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహణ క్రమబద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ముఖ్యమైన పాత్రని పోలీసులు వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరిగేటట్లు హింసాత్మక సంఘటనలు జరగకుండా చూడాల్సిన అనితర బాద్యత పోలీసు శాఖ పై ఉంటుందని అన్నారు. జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఎన్నికలకు సంభందించి గ్రామాలలో జరిగే ప్రతి విషయం పోలీసులకు తెలిసి ఉండాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ అధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై ఎం సి సి వాయిలేషన్ కేసులు నమోదుచేయాలన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అందరితో మర్యాదగా ప్రవర్తించాలి. గ్రామాలలో పట్టణాలలో ఉన్న ఎన్నికల వాతావరణ గురించి ముందుగానే గమనించి ఏదైనా సంఘటనను జరిగే సూచనలు ఉంటే వెంటనే పై అధికారులకు ముందుగానే తెలిజెయాలి, ఎన్నికల సందర్భంగా జరిగే ప్రతి సంఘటననూ వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ తీసుకోవాలని తెలిపారు. రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు ఇంటింటి ప్రచారం పై నిఘా ఉంచాలని తెలిపారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ప్రతి మండల పరిధిలో 24చీ7 విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అధికారులు సిబ్బంది తరచుగా వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ప్రతి అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి సమాచారాన్ని సేకరిస్తూ ఉండాలన్నారు. విపిఓలు తరచుగా గ్రామాలను సందర్శించి, ఎలక్షన్స్ కు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. గత ఎన్నికలలో గొడవలు జరిగిన గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గత ఎన్నికలలో కేసులు నమోదైన వారి పైన, మరియు చెడు నడతగల వారిని విడతలవారీగా బైండోవర్ చేయాలన్నారు. ప్రతి విపిఓ గ్రామాలను సందర్శించినప్పుడు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, యువజన సంఘాలతో కలసి వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని గ్రూప్ లలో సమాచారాన్ని పంపించాలన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏ విధంగా పని చేస్తున్నాయో తనిఖీ చేయాలన్నారు, పనిచేయని సీసీ కెమెరా సీసీ కెమెరాలు వెంటనే రిపేర్ చేయించాలన్నారు. ప్రతి ఎలక్షన్ ఒక కొత్త అనుభవం నేర్పుతుందన్నారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని, గ్రామములో ఏచిన్న సంఘటన జరిగినా సమాచారం వచ్చే విధంగా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పెంపొందించుకోవాలన్నారు. పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. క్రిటికల్, నార్మల్ గ్రామాల గురించి, మరియు ట్రబుల్ మంగర్స్, పాత నేరస్తుల గురించి మరియు గత ఎన్నికలలో నేరాలు చేసిన వ్యక్తుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల సమయంలో గోడవలను సృష్టించే వ్యక్తులను గుర్తించాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా ఏవరైనా పాల్పడితే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ఆయుధ లైసెన్స్ కలిగిన వారి వద్ద నుండి ఆయుధాలను డిపాజిట్ చేపించాలని ఆదేశించారు. ఎన్ బి దబ్ల్యూ ఏస్ నాన్ బేలబుల్ వారెంట్ ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. తరచుగా పోలింగ్ కేంద్రాలను సందర్శించాలన్నారు. గ్రామాలలో పట్టణాలలో ఎన్నికల సందర్భంగా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించిన డబ్బులు పంచినా ఓటర్లను మభ్యపెట్టిన ఎలాంటి చర్యలకు పాల్పడ్డా వెంటనే ఎలక్షన్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1950, ఫోన్ చేసి వివరాలు తెలపాలని సూచించారు. ఎస్ఐలు, సీఐలు, ఏసీపీలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. ఎస్ఐలు, సీఐలు పోలీస్ సిబ్బంది ప్రతిరోజు గ్రామాలను సందర్శించాలని గ్రామస్తులతో మమేకమై గ్రామంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సప్ ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ నాపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఎలక్షన్ డిఎస్ఆర్ ప్రతిరోజు మానిటర్ చేయాలని అధికారులకు తెలిపారు. ఎస్ఎస్టి (స్టాటికల్ సర్వలెన్స్ టీమ్స్), యంసిసి (మోడల్ కండక్ట్ కోడ్ టీమ్స్ ),, బార్డర్ మరియు ఇతర చెక్పోస్టులు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బందితో కలిసి అప్రమత్తంగా మరియు పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, లిక్కర్, మరే ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్ పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఈ పెట్టి కేసులు వెంటనే డిస్పోసల్ చేయాలని సూచించారు, సిఇఐఆర్ పోర్టల్ ట్రేస్ అయినా సెల్ ఫోన్ లను సంబంధిత వ్యక్తుల వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు అప్పగించాలని సూచించారు. సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయినా డబ్బులను సంబంధిత బాధితులకు త్వరగా ఇప్పించే విధంగా బ్యాంకు అధికారులతో ప్రతిరోజు మానిటర్ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగు ఉన్న కేసులను త్వరగా ఛేదించాలని తెలిపారు. పోక్సో, ఎస్సీఎస్టీ మహిళలకు సంబంధించిన కేసులలో 60 రోజులలో కేసుల పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ వేయాలని సూచించారు. పోక్సో, మహిళలకు సంబంధించిన కేసులలో ఎఫ్ఐఆర్ నుండి చార్జి సీటు వరకు ప్రతి అంశంలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండే విధంగా పరిశోధన జరగాలని తెలిపారు. పోక్సో, మహిళలకు సంబంధించిన కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా పరిశోధన ఉండాలని సూచించారు. గంజాయి, ఇతర డ్రగ్స్ కేసులను ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ఇన్వెస్టిగేషన్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. 2023 సంవత్సరంలో విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మరియు అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకాలు ప్రకటించారు.సిపి చేతుల మీదుగా సేవా పథకాలు అధికారులకు సిబ్బందికి అందజేసి అభినందించారు. విధినిర్వహణలో నిజాయితీగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఉండే ప్రతి అధికారికి డిపార్ట్మెంట్లో ఏదో ఒక రోజు గుర్తింపు వస్తుందని ఆ గుర్తింపుకే నిదర్శనంగా రివార్డులు, అవార్డులు, సేవా పతకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న 499 గ్రామాలకు విపిఓలను కేటాయించడం జరిగింది. వారందరికీ సపరేట్గా గ్రామ సమాచార నోట్బుక్ తయారుచేసి సంబంధిత ఎస్ హెచ్ ఓ లకు అప్పగించడం జరిగిందన్నారు.వారం రోజులలో పూర్తి గ్రామ సమాచారాన్ని బుక్కులో పొందుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రాంచందర్రావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, సుమన్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, సీఐలు, ఎస్ఐలు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



మద్దూర్ /దూల్మిట్ట, మేజర్ న్యూస్ : వచ్చే హరితహారం నాటికి మొక్కలు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు. మండలంలోని కూటిగల్, రెడ్యా నాయక్ తండ, హనుమ తండా, దుబ్బ తండ, కొండాపూర్, గ్రామాలలో నర్సరీలను ఎంపీడీవో రామ్మోహన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ వచ్చే హరితహారం నాటికి మొక్కలు సిద్ధంగా ఉంచాలని, మొక్కల సన్యరక్షణ పట్ల అధికారులు శ్రద్ధ వహించాలని తమ సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. అనంతరం కొండాపూర్, దుబ్బ తండ, గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి పని ప్రదేశాలలో త్రాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు తప్పనిసరిగా ఉంచాలని ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఉపాధి కూలీలు ఏలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సిబ్బంది చర్యలు చేపట్టాలని తమ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మోహన్ ఉద్దీన్ టెక్నికల్ అసిస్టెంట్లు దేవేందర్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు అనిత, అశోక్, నవీన్, సదానందసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సాగుతున్న పది పరీక్షలు

### పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని సందర్శన

### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాల మెదక్ లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలోకి వెళ్లి పరీక్షలు కొనసాగుతున్న తీరును వారు పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు పరిశీలించి, అధికారులు పలు సూచనలు చేశారు.పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బీజేపీ మండల నూతన కమిటీ ఎన్నిక



న్యాల్కల్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా (బీజేపీ) న్యాల్ కల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ బీజేపీ మండల అధ్యక్షుడు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాగా మండల కమిటీలో భాగంగా మండల ఉపాధ్యక్షులుగా ఉషాల్, రాములు. శ్రీకాంత్ ముదిరాజ్. సతీష్ గుప్తా. మధుసూదన్ రెడ్డి. గోపాల్ సంతోష్ రెడ్డి , ప్రధాన కార్యదర్శులుగా రాహుల్ పాలింకార్. శ్రీకాంత్, మల్లేష్, భీమ్ యాదవ్. కార్యదర్శులుగా శివకుమార్, కె కృష్ణ, దౌలప్ప, అనిల్ యాదవ్, సంతోష్ పాటిల్, సంతోష్ రెడ్డి, నర్సింహా, కోశాధికారి నాగిరెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి డిలీప్ యాదవ్, బీజేవైఎం మండలం అధ్యక్షుడు వాసు మాడివల్, బి జె వై ఎం ఉపాధ్యక్షుడు దినేష్ ముదిరాజ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నర్సింలు, కిషన్ మోర్చా అధ్యక్షుడు కాశినాథ్, కిషన్ మోర్చా ఉపాధ్యక్షుడు పవన్ మహారాజ్, మహిళా మోర్చా కమ్మరి సంగీత, మైనారిటీ మోర్చా ఎం డి సద్దాం, గిరిజన మోర్చా అరవింద్ చౌహన్ ఓబిసి మోర్చా అనిల్ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరి మల్లేష్ , కార్యవర్గ సభ్యులు పాండు ఓనం రెడ్డి ఏ.రాములు, లావేష్ పాటిల్ తదితరులు ఉన్నారు.

# శ్రీ పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవము

## -పులిమామిడి రాజును ఆహ్వానించిన శ్రీ కృష్ణానగర్ కాలనీ బృందం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం, సిద్దాపూర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయము నందు శ్రీ పంచముఖ ఆంజనేయ, గణపతి, శివలింగం, నంది, నవగ్రహ, నాగదేవత, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజుని ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం తేదీ 28-03-2024 గురువారము నుండి మొదలు కొని, 30-03-2024 శనివారము వరకు జరుగునని, 30వ తారీఖున ఉదయం 8:00 గంటల నుండి ఆవాహిత దేవతా పూజ, ఉ.10.35 ని. మిథునలగ్నసుము హూర్తమున యంత్ర ప్రతిష్ట, మధ్యాహ్నం 12 గంటలకు మహా పూర్ణాహుతి, తీర్థ ప్రసాదములు, మహా ప్రసాద వితరణ నిర్వహించబడునని, ఇట్టి కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడం జరిగింది. ఇట్టి ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందించిన పులిమామిడి రాజుకి ఆలయ కమిటీ సభ్యులందరూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెమలి కొండ వేణుమాధవ్, సిద్దాపూర్ కౌన్సిలర్ గుండు రవి, ఆలయ కమిటీ సభ్యులు బూస శేఖర్, గుండు బిక్షపతి, గురువుల నాగరాజు, కొత్త రమేష్, రాజ్ కుమార్, కల్లెం రాజు, రాము మరియు పీఎంర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ళ.సంజీవ్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న లాంఛల పై మండి పడ్డారు ధరణి ప్రక్షాళన స్పెషల్ డ్రైవ్ పెరుతో మరియు బర్త్ సర్టిఫికెట్ ఏది కావాలన్న లంచం ఇస్తేనే పనులు చేస్తా అని



అంటున్నారని నా ఇంటికి వచ్చి ప్రజలు వాపోతున్నారని ఆయన అన్నారు ఇలాంటి వి అసలు సహించేది లేదని తొందరలో కలెక్టర్ తో వచ్చి మొత్తం బండారం బయట తీస్తా అని అన్నారు నీటి సమస్య పై ప్రత్యక దృష్టి పెట్టాలని అన్నారు వైద్యం లో ఎక్కడ ఏమి తగ్గకుండా చూసుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు విద్యుత్ శాఖ వచ్చేది ఎండ కాలం కాబట్టి ప్రజలు మరియు రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు సమావేశంలో వచ్చిన కంప్లాంట్స్ ను త్వరగా పని పూర్తి చేయాలి అంగన్వాడీలలో అటెండెన్స్ తక్కువ కాకూడదని దాని పై దృష్టి సారించాలని అన్నారు పిల్లలకు గర్భినులకు పోషక ఆహారాలు మరియు అవగాహన లోపం రాకుండా చూసుకోవాలని మరియు కేటాయించిన ఆహారాన్ని కరెక్ట్ గా అందించాలని అన్నారు. గతంలో లేని సీసీ రోడ్డు పై బిల్లులు లేపుకున్నారని ఇప్పుడు ఇలాంటి వి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు యువత కి బిసినెస్ లలో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్ పై అవగాహన కల్పించాలని వారికి ఒక దారి చూపాలని అన్నారు అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ అభివృద్ధి దిశగా వెళ్దాం అని అన్నారు అసలైన అర్హులకు అన్ని పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రురల్ ఇండస్ట్రీ పాలసీ తీసుకురావాలని విన్నవించనని దాని వల్ల మహిళలు యువతకు ఒక మార్గం దొరుకుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంపీపీ వైస్ ఎంపీపీ మరియు ఎంపీటీసీ లు పంచాయత్ సెక్రటేరీలు స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# యువకుని అదృశ్యం

## ఆచూకీ తెలిపితే రూ 50,000 రూపాయలు బహుమతి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం బాలాజీ నగర్ లో నివాసం ఉంటున్న
కొత్తగళ్ల లవన్ కుమార్ ఖ్/ కొత్తగళ్ల గంగాధర్ అనే యువకుడు ఈనెల 11 వ తారీకు ఇంటి నుంచి డ్యూటీ నిమిత్తము వెళ్లడం జరిగింది. తిరిగి ఇంటికి రాలేదు సుమారు పది రోజుల నుంచి బంధువులు, తెలిసిన వారినందరిని అడిగి వెతకడం జరుగిందని అయినా ఆచూకీ దొరకలేదు కావున ఎవరైనా ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి కనపడితే వెంటనే ఈ మొబైల్ నెంబర్ కు '919848473320 సంప్రదించగలరు. ఆచూకీ తెలిపిన వారికి 50,000 వేల రూపాయలు నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని తండ్రి కొత్తగొల్ల గంగాధర్ తెలిపారు .

# ఎన్నికల నియమావళి పాటించాలి

## : ఎస్సై విద్యా చరణ్ రెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండలంలోని అన్ని గ్రామాలకు పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల నియమావళి అనుచరించాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతుంది సామాజిక మధ్యమాలో అనుచిత వ్యాఖ్యలు చేయరాదు బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం 50 వేల నగదు కంటే డబ్బును తీసుకువెళ్లకూడదని ప్రతి డబ్బులకు కూడా ఆధారాలు ఉండాలి ఇష్ట రాజ్యాంగ ఒక్కరికి వ్యక్తిగతంగా కానీ రాజకీయంగా గాని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకోబడుతుంది ఎస్సై విద్యాచరన్ రెడ్డి తెలిపారు.

# ఆసాని కుంట కబ్జా నుండి పరిరక్షించాలి

## తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేత

## ఐ ఎన్ టీ యు సి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:ఆసాని కుంట ను పరిరక్షించాలని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం ఆయన జిన్నారం తహశీల్దార్, కలెక్టర్ కార్యాలయం, నీటి పారుదల శాఖ ఇతః కార్యాలయంలో వ్రాతపూర్వకంగా పిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారంలోని ఆసాని కుంట సర్వే నెంబర్ 296/7/1,296/7/2 లలో ఓ వ్యక్తి కబ్జా కి పాల్పడి షెడ్లు నిర్మించి పరిశ్రమ కు అద్దె కు ఇచ్చారని గ్రామ పంచాయతీ, మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించారని, గతంలో జిన్నారం తహశీల్దార్ కబ్జా కూల్చివేసిన సదరు వ్యక్తి కబ్జాలకు పాల్పడినట్లు తెలిపారు.వెంటనే విచారణ జరిపి కబ్జాలకు పాల్పడిన వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకుని ఆసాని కుంట పరిరక్షించాలని ఆయన కోరారు.

# వీర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధురాలు

- మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు.
- సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు జి భాస్కర్.




దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక లో సీపీఎం పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం గారి రెండవ వర్ధంతి సందర్భంగా ఆమే ఫోటోకు పూలమాళ వేసి నివాళులర్పించారు. అనంతరం సి పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొనీ జగీర్దార్లనూ,దొరలను,దేశ్ ముఖ్ లను వారి కిరాయి సైన్యం రజాకార్లను తరిమి కొట్టిన వీరనారి మల్లు స్వరాజ్యం అన్నారు.బాంచన్ దొర కాళ్ళు మొక్కుతా అనే విధానానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలోని మహిళలందరినీ నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా ఐక్యపరచి సాయి దళంలో చేరి ఆయుధాలు పట్టి పోరాటం చేసిన మహనీయురాలని కొనియాడారు. అ విధంగా ప్రజల కొరకే జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలని అన్నారు. భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ ఉద్యమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. మల్ల స్వరాజ్యం జీవితాంతం ప్రజల కోసం పోరాడుతూనే తను మరణించిన అనంతరం తన శవాన్ని కూడా మెడికల్ కాలేజీలో దానం చేయాలని నిర్ణించుకుందని అందులో భాగంగా మెడికల్ విద్యార్థులకు కూడా ఉపయోగపడే పద్ధతిలో పనిచేశారని. చనిపోయిన అనంతరం మెడికల్ కాలేజీకి తన మృతదేహాన్ని అందించారని గుర్తు చేశారు. అంతటి గొప్ప ఆదర్శవంతురాలు కమ్యూనిస్టు సిపిఎం పార్టీ నాయకురాలని కొనియాడారు. ఈరోజు మల్లు స్వరాజ్యం ను ఆదర్శంగా తీసుకొని ఈ దేశంలో కొనసాగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు.దేశంలో కొనసాగుతున్న బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొంపల్లి భాస్కర్,రాజు,మల్లేశం,సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




అక్బర్ పేట్ / భూంపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో చార్వాక మోడల్ స్కూల్ నందు స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ చార్వాక కుమార్ ఉపాధ్యాయులు అయినా వారికి మెడల్స్ ప్రశంశ పత్రాలు అందచేసి మాట్లాడుతూ విద్యార్థులు వారి జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించేవరకు నిరంతరం శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని అందుకోగలరున్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు డి ఈ ఓ గా ఏ,అశ్విత్ డిప్యూటీ డి ఈ ఓ గా విజయసాయి రెడ్డి, విద్యాధికారి గా పి, అశ్విత, ప్రిన్సిపాల్ గా నిహారిక, ఉపాధ్యాయులు గా ఆశీర్వాద, మౌనేష్, చక్రి, భరత్, దిలీప్, సహర్ష, అక్షర ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కృష్ణ,ఉపాధ్యాయ బృందం పద్మ,శ్యామయ్య లలిత, లత స్వాతి, వరలక్ష్మి, ఆగారి, విద్యార్థులు పాల్గొన్నారు

# దొడ్డి కొమురయ్య చిత్రం,చిత్ర నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుంది

## దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రం

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీలతో దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకులు ఎం సేనాపతి అధ్యక్షతన ఆదివారం రోజున హైదరాబాద్ కోటిలోని బీసి సాధికార భవనంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య మనవడు దొడ్డి చంద్రం హాజరై మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం దర్శకుడు సేనాపతి తెలంగాణలో ఉన్న 33 జిల్లాలను తిరుగుతూ ప్రతి జిల్లాలో అన్ని కుల సంఘ నాయకులకు ఒకచోట చేర్చి సినిమా నిర్మాణం గురించి వివరిస్తూ, సినిమా నిర్మాణం కోసం సబ్బండ వర్గాలతో జిల్లా కమిటీలు వేస్తూ అందరిని భాగస్వామ్యం చేయడం చాలా గొప్ప ప్రయత్నం అని అన్నారు.ప్రపంచ సినీ చరిత్రలో ఏ దర్శకుడు కూడా ఇన్ని వర్గాల ప్రజల తో సినిమా తీయలేదని అన్నారు. గతంలో దొడ్డి కొమరయ్య చరిత్రను కావాలనే కొందరు బయటికి రాకుండా అడ్డుకున్నారని ఇప్పుడు అటువంటి ఆటలు సాగవని తెలంగాణలో ఉన్న అన్ని సబ్బండ వర్గాల ప్రజల ద్వారా ఈ సినిమాను నిర్మించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని దొడ్డి కొమురయ్య కోరుకున్న సమ సమాజ స్థాపనకై ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరుతూ చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్న సబ్బండ వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.చిత్ర దర్శకుడు సేనాపతి మాట్లాడుతూ గత 8 నెలల్లో 33 వారాలు,250 రోజులుపాటు 15 వేల కిలోమీటర్లు తిరిగి ఇప్పటివరకు తెలంగాణలో ఉన్న 33 జిల్లాలలోని అన్ని సబ్బండ వర్గాల ప్రజల చేత జిల్లా కమిటీలు వేశానని తెలిపారు.దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఈ సినిమా షూటింగ్ వచ్చే నెల 3న జనగామ జిల్లా,దేవరుప్పల మండలం,కడివెండి గ్రామంలో తెలంగాణలోని 150 కులాల రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో,అన్ని రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో,దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణం కోసం ఏర్పడ్డ 33 జిల్లాల జిల్లా కమిటీల నిర్వహణలో షూటింగ్ ని చాలా పెద్ద ఎత్తున ప్రారంభించబోతున్నట్టు తెలియజేశారు.అనంతరం దొడ్డి కొమురయ్య చిత్ర నిర్మాణ కమిటీ సిద్దిపేట జిల్లా చైర్మన్ సింగోజు మురళీకృష్ణ అచార్యులు మాట్లాడుతూ జిల్లా నుండి ఆసక్తి కలిగిన సహా నిర్మాతలను, నటీనటులను తీసుకురావడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి వచ్చిన దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ జిల్లా చైర్మన్లు,వైస్ చైర్మన్లు,కన్వీనర్లు,కో కన్వీనర్లు తమ,తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కంది సూర్యనారాయణ,మర్కంటి భూమన్న,పచ్చిపాల సుబ్బయ్య, దూడల బుచ్చయ్య,ముంజల బిక్షపతి గౌడ్,బల్దే మల్లేశం,టి ఎన్ స్వామి,రావుల సురేష్,చౌదర్పల్లి పర్వతాలు,సిరిగిరి కృష్ణ,భగవాన్ దాస్,కొంగల పాండు,బొగ్గు ఆంజనేయులు,సునీల్ చంద్ర, పోతిరెడ్డి రమణ,కొత్తపల్లి మల్లయ్య, సాప శివ రాములు నేత, రాజకుమార్,గుడిపల్లి ఓదేలు, పంబాల దుర్గాప్రసాద్, హనుమంతుల రామ్ జోషి, ఓంకార్,ఈ.రాజ్ కుమార్,లక్ష్మణ్ నాయక్,జెల్లీ స్రవంత్,గువ్వల శ్రీనివాసులు,దేవరపాగ కృష్ణయ్య, డి.మౌనిక,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ పదవి నుండి షేక్ మహబూబ్ తొలగింపు..!

## -రాష్ట్ర కమిటీ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: (టి వై జె ఎఫ్) తెలంగాణ.యూత్.జర్నలిస్ట్.ఫెడరేషన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడడానికి అకుంఠిత దీక్షతో జర్నలిజం విలువలను కాపాడే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్త జర్నలిస్టుల హక్కుల కోసం ఏర్పడ్డ టి.వై.జె.ఎఫ్ సిద్ధాంతాలను విస్మరిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని రాష్ట్ర కమిటీ తీర్మానించింది. సోమవారం టీ వై జె ఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి టీ.వై.జె.ఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు గారు, టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారు,డాక్టర్ దుర్గా ప్రసాద్ రావు గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సమావేశంలో నిర్ణయించబడిన రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ గారిని పదవి నుండి తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. టీ.వై.జె.ఎఫ్ సంఘంలోని కొందరు సభ్యులు ఫిర్యాదు చేయడం వల్ల రాష్ట్ర కమిటీ చైర్మన్ నియామకం (పదవిని) రద్దు చేయబడిందని అన్నారు. టి.వై.జె.ఎఫ్ జర్నలిస్టు మిత్రులందరికీ, యూనియన్ ముఖ్య సభ్యులకు,రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ,మండల కమిటీ,పట్టణ కమిటీ, అధ్యక్ష కార్యదర్శులకు తెలియజేయునది ఏమనగా ఎక్కడి వారు అక్కడనే కొనసాగాలని తీర్మానించామన్నారు.ఈ సందర్భంగా టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్,శ్రీ డాక్టర్ తనుగుల జితేందర్ రావు గారు మాట్లాడుతూ మన సంఘంలో ఉన్న జర్నలిస్టు సోదరులు, సోదరీమణులకు ఉచితంగా గుర్తింపు కార్డు ఇచ్చే విషయమై రాష్ట్ర కమిటీ విశ్లేషణ జరుపుతుందని,ఇందుకు నలుగురితో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసి త్వరలోనే టీ.వై.జె.ఎఫ్ యూనియన్ సభ్యులందరికీ తీపి కబురు వినిపిస్తామని అన్నారు.అప్పటివరకు ఎవరికీ ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకోవడానికి మన రాష్ట్ర అధ్యక్షులు ఫోన్ నెంబర్. (7702152152) సంప్రదించగలరని అన్నారు. ఇకపై మన సంఘం యొక్క అభివృద్ధికి సంఘంలోని ప్రతి జర్నలిస్టు తోడ్పడతారని భావిస్తూ అలాగే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కూడా కొత్త గుర్తింపు కార్డులను అతి త్వరలో అందరికీ రాష్ట్ర కమిటీ అందజేయగలదనీ ఈ సందర్భంగా తెలియజేశారు.

# డిగ్రీ కళాశాలలో కలెక్టర్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పిల్లి కోటియాల్ మెదక్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలను సందర్శించిన కలెక్టర్ రాహుల్ రాజ్. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల పనితీరు ఆదర్శనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల పిల్లి కోటియాల్ వద్ద తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా.కళాశాల నిర్వహణ పనితీరును, కోర్సుల వివరాలు, గతంలో విద్యార్థుల పాస్ పర్సంటేజ్ వైస్ ప్రిన్సిపల్ సబిత ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో 665 మంది విద్యార్థినులు వివిధ కోర్సులలో విద్యను అభ్యసిస్తున్నారని అనుభవిజ్ఞులైన ఫ్యాకల్టీ ల ద్వారా ఉత్తమ విద్యా బోధన అందిస్తూ విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి సబితా సంబంధిత తదితరులు పాల్గొన్నారు.



# జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు - ఇద్దరు నిందితుల అరెస్టు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:అక్రమంగా జింక కొమ్ముల వ్యాపారాన్ని చేపడుతున్న ఇద్దరు నిందితులను మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని వారివద్దనుంచి రెండు జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమాల్ తెలిపారు. డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమాల్ తెలిపిన వివరాల ప్రకారం.....మెదక్ జిల్లాకు చెందిన పిట్లల శోభన్‌బాబు(25),వరంగల్ దొమ్మాట ప్రాంతానికి చెందిన బోనాల నాగా చారి (40)లు స్నేహితులు వీరిద్దరు అధికంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో జింకల కొమ్ములను అమ్మే వ్యాపారాన్ని ఎంచుకున్నారు. వీరిద్దరు తమకు తెలిసిన వారికి అధిక ధరకు జింకల కొమ్ములను అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, తమ పోలీసులు వలపన్ని వీరిద్దరిని పట్టుకుని,వారివద్దనుంచి రెండు జింకల కొమ్ములు,కొంత సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ దాడి కేసుల ఫారెస్ట్ ఆఫీసర్ వి. అనురాధ,డి.ఆర్.ఓ. కె. జ్యోతి, డి.ఆర్.ఓ. కె. శంకర్,ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ,ఎస్.ఐ.ఎన్.నరేష్,తోపాటు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తూము వినయ్ కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్: సీఎం రేవంత్ రెడ్డిని ఢిల్లీలో కలిశారు తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ తూము వినయ్ కుమార్ మంగళవారం ఉదయం 11 గంటలకు ఢిల్లీలో జరుగుతున్న సి డబ్ల్యు సి ప్రెస్ కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ వీరితోపాటు ఏఐసీసీ సెక్రెటరీ, మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ వంశీచంద్ రెడ్డి, దీపా దాస్ మున్షి, మధు యాష్ కి, కర్ణాటక ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ యాదవ్ తదితరులతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

# ఆదర్శంగా నిలిచిన అనూప్...



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాచిగూడ క్రాస్ రోడ్ లో దొరికిన రూ. 25 లక్షల ను సుల్తాన్ బజార్ స్టేషన్లో అప్పగించిన ఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... కాచిగూడ సరిహద్దులోని బర్కత్పురాలో నివసిస్తున్న అనూప్ (35) ఎలక్ట్రిక్ స్కూటర్ (టీఎస్ 09 జి ఎఫ్ 1401) మీద సికింద్రాబాద్ నుండి కాచిగూడ క్రాస్ రోడ్ మీదుగా ఇంటికి వెళ్తున్నాం. ఈ సమయంలో చౌరస్తా సమీపంలో ఉన్న తారకరామ థియేటర్ వద్ద రూ. 25 లక్షల డబ్బులు ఉన్న బ్యాగు దొరికింది. వెంటనే బ్యాగును స్థానిక సుల్తాన్ బజార్ స్టేషన్ కు తీసుకువెళ్లి అధికారులకు అప్పగించాడు. అధికారులు డబ్బుల వివరాలు నమోదు చేసుకొని ఐటీ అధికారులకు తదుపరి ఇన్వెస్టిగేషన్ కొరకు అప్పగించారు. నిజాయితీగా దొరికిన డబ్బులను తెచ్చి అప్పగించిన అనూప్ ను స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి సహా మిగిలిన సిబ్బంది ఈ సందర్భంగా అభినందించారు.

# సుల్తాన్ బజార్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్ పెట్రోలింగ్...



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈస్ట్ జోన్ ఎ సి పి శంకర్, సుల్తాన్ బజార్ స్టేషన్ ఎస్హెచ్ఓ శ్రీనివాసాచార్యులు ఇతర పోలీసు సిబ్బందితో కలిసి స్టేషన్ పరిధిలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ పెట్రోలింగ్ నిర్వహించారు. సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్, ఆంధ్ర బ్యాంక్, గుజరాత్ గల్లి ,కేవస్ లైన్, రాయల్ ప్లాజా, రామకోటి క్రాస్ రోడ్, గణేష్ టెంపుల్, పంషీర్బాగ్ ,రాజ్మోహన్న, కాచిగూడ క్రాస్ రోడ్, లడ్డు పాన్ షాప్ ,కుద్బి కూడా, ఇస్లామియా బజార్ ,మేరు బాబా నగర్, కోటి ఉమెన్స్ కాలేజ్ ,గోకుల్ చాట్, కబూతర్ ఖానా, జైన్ మందిర్ తదితర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు పోయేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ పెట్రోలింగ్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

# మోడీకి స్వాగతం పలికిన బీజేపీ నాయకుడు అంబాల రాజేశ్వర్ రావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: విజయ సంకల్ప యాత్రలో భాగంగా బేగంపేట విమానాశ్రయంలో దేశ ప్రధాని మోడీకి స్వాగతం పలికిన సీతాఫలమండి బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర్ రావు.

# స్వీయ అవగాహనే ఎయిడ్స్ వ్యాప్తిని అరికడుతుంది








హైదరాబాద్ , మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతి ఒక్కరి స్వీయ అవగాహనే హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాప్తిని అరికడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం(టీ ఎస్ఎసీఎస్) మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో జీవ నైపుణ్యాల ద్వారా హెచ్ఐవి నివారణపై ఒకరోజు సదస్సును నిర్వహించింది. గీతమ్ లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టీఎస్ఏసీఎస్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పినపాటి ప్రసాద్, కాకతీయ విశ్వవిద్యాలయం డీన్ ప్రొఫెసర్ పింగలి నరసింహారావు, టీఎస్ ఏసీఎస్ సంయుక్త డైరెక్టర్ డాక్టర్ చంద్రారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టీ.ఎన్.స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు పాల్గొని, లైఫ్ స్కిల్స్ ద్వారా హెచ్ఐవి నివారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విశ్వవ్యాప్తంగా ,మనదేశంలో, ముఖ్యంగా తెలంగాణలోని హెచ్ఐవి కేసుల భయకరంమైన గణాంకాలను ఈ సందర్భంగా వారు ప్రముఖంగా ప్రస్తావించారు. స్వీయ అవగాహన, సమస్య పరిష్కారం, నిర్ణయం తీసుకోవడం, విమర్శనాత్మక ఆలోచన,భావప్రకటన, భావోద్వేగం, ఒత్తిడిని అధిగమించడంతో సహ హెచ్ఐవీ నివారణలో సహాయ పడే పది ముఖ్యమైన జీవన నైపుణ్యాల ను నిపుణులు వివరించారు.హెచ్ఐవీ వ్యాప్తిచెందే వివిధ మార్గాలు, వ్యక్తులపై దాని ప్రభావాన్ని కూడా చర్చించారు. సవాళ్లను అధిగమించే దానికి, జీవన నైపుణ్యాలను ఉపయోగించుకునేలా హెచ్ఐవీ సోకిన వ్యక్తులను వక్తలు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. తొలుత, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త నాగేంద్రకుమార్ అతిథులను స్వాగతించారు. ఇతర సమన్వయకర్తలు,విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ప్రముఖ కళాకారిణి డాక్టర్ నీనా ప్రసాద్ నృత్య ప్రదర్శన : ప్రముఖ కళాకారిణి డాక్టర్ నీనా ప్రసాద్ మోహినియాట్టం నృత్య ప్రదర్శన మంగళవారం గీతం యూనివర్సిటీలో జరిగింది. ఈ ప్రదర్శనను స్పిక్ మెకే హెరిటేజ్ క్లబ్ సహకారంతో స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్ నిర్వహించింది. గురువుకు నివాళిగా 'చొల్కెట్టుతో శాస్త్రీయ నృత్య పారాయణం ప్రారంభమైంది. తర్వాత వసుంధర సుందర ధార భూమి' ప్రదర్శన గాత్రానికి తగ్గ అభినయంతో అలరించింది. ఆ తరువాత ప్రతిభా తే రచించిన 'పద వర్ణంతో కొనసాగి,'తిల్లానా'తో ముగిసి,ప్రేక్షకులను ఆనంద డోలికల్లో ముంచేసింది .మాధవన్ సంపూత్రి సీపీ (గానం), రమేష్ బాబు కేపీ (మృదంగం), అరుణ్ దాస్ సీపీ (ఇడక్క), కోలంక సాయికుమార్ (వయోలిన్) తదితరులు డాక్టర్ నీనా ప్రసాద్ కు సహకారం అందించారు.మోహినియాట్టం పారాయణం వంటి కార్యక్రమాల ద్వారా మనదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రచారం చేయడం గీతం, హైదరాబాద్ కొనసాగిస్తోంది.

### గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో

# 24న పిచ్చుక గూళ్లు, నీళ్ల తొట్టెలు పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌: ఎండాకాలం మూగజీవుల దాహార్తిని తీర్చేందుకు కాలనీ వీధుల్లో నీటి తొట్టెలు, డాబాలపైన పక్షుల నీళ్ల కొరకు మట్టి మూకుళ్లు, పిచ్చుకల ఆశ్రయం కొరకు మట్టితో చేసిన పిచ్చుకల గూళ్లను వాటి ఆహారం కొరకు కొర్రలు, సజ్జలు, రాగులు తదిగర గింజల ప్యాకెట్లను ఈనెల 24వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. 24 ఆదివారం ఉదయం 8 గంటలకు బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ విప్ర సేవాసమితి ప్రక్కన ఇంజాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న ఊ స్కూల్ ప్రాంగణం నందు ఉచిత పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా 24న సెలవు రోజు కాబట్టి పంపిణీకి సిద్ధం చేస్తున్నామని భావన శ్రీనివాస్‌తో పాటు మనోహర్, గద్దె విజయ్‌నేత, పర్యావరణ వేత్త సూర్యకుమారిలు తెలిపారు. జాగృతి అభ్యుదయ సంఘం, ఊ స్కూల్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పంపిణీ కార్యక్రమానికి ప్రకృతి ప్రేమికులు, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ వాసులతో పాటు పరిసర కాలనీల వాసులు హాజరై పిచ్చుక గూళ్లు, మూకుళ్లు తీసుకువెళ్లాలని పక్షుల దాహార్తిని తీర్చాలని వారు కోరారు. వివరాలకు 9985985958 నెంబర్‌లో మనోహర్‌ను సంప్రదించాలని వారు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల హెచ్ఆర్ఏ తగ్గింపుపై ప్రభుత్వం పునరాలోచించాలి

## ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పెరిగిన పని భారంతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు పిఆర్సి, హెచ్ఆర్ఏ తగ్గింపులు వుండు మీద కారం చల్లినట్లుగా మారాయని ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. బుధవారం ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక యాదయ్య, ప్రధాన కార్యదర్శి పద్మారావు, చైర్మన్ పి. సుభాష్ లు కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల హెచ్ఆర్ఏ తగ్గింపు పై వునరాలోచన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పిఆర్సి ఫిట్మెంట్ 21 శాతం కు పెంచడంతో నిరాశలో ఉన్న కార్మికులకు హెచ్ఆర్ఏను 30% తగ్గించి 24% చేయడం ఎంతో బాధ కలిగించిందని ఆవేదన చెందారు. ఆర్టీసీలో 85% మంది ఎస్సీ, ఎస్టీ వర్గాల వారే కార్మికులు గా ఉన్నారని తెలిపారు. ఈ విధానం ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో తీసుకున్నట్లుగా ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి నడిచిన ఆర్టీసీ కార్మికులకు, సాధించిన తెలంగాణలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు తీవ్ర వేదనను కలిగిస్తున్నాయని వెల్లడించారు. పిఆర్సి 30%, హెచ్ఆర్ఏ యధావిధిగా ఉండేట్టు చేసి కార్మికులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్లు ఆదుకోవాలని నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు సుద్దాల సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, కోశాధికారి బీడీ రావు, ఎం రవీందర్ ,పి ప్రభాకర్, నరసింహ, జయ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ ప్లాంట్‌ను ఆవిష్కరించిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశవు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ఓఈఎంలలో ఒకటిగా ఉంది మరియు ఇప్పటికే హోషియార్పూర్ పట్టణాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ తయారీ కేంద్రంతో ప్రపంచ పటంలో ఉంచింది. రాష్ట్రంలో రెండు కొత్త ప్లాంట్లకు శంకుస్థాపన చేయడానికి కంపెనీ ఉత్సాహంగా ఉంది, దీనికి భూమిపూజ కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పాల్గొన్నారు. గత ఏడాది చివర్లో ప్రకటించిన కొత్త రౌండ్ పెట్టుబడులకు అనుగుణంగా, సోనాలికా కొత్త ట్రాక్టర్ అసెంబ్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు రూ .1000 కోట్లు, అదనంగా కొత్త హై ప్రెజర్ ఫౌండ్రీ ఏర్పాటుకు రూ .300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ముఖ్యమంత్రి మాన్ హోషియార్ పూర్ లో సోనాలికా గ్రూప్ యొక్క దార్శనిక విస్తరణ ప్రణాళికను ఆవిష్కరించారు, జపాన్ కు చెందిన అనుభవజ్ఞులైన ఇంజనీర్లు ఈ కొత్త సదుపాయాన్ని రూపొందించారు, కఠినమైన జపనీస్ తయారీ ప్రమాణాలకు కట్టుబడి ఉన్నారు, సోనాలికా యొక్క పాదముద్రను 150 దేశాలలో విస్తరించడానికి అసమాన నాణ్యత మరియు సామర్థ్యాన్ని నిర్ధారించారు. ఈ కొత్త ప్లాంట్ ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ ప్లాంట్ యొక్క గర్వించదగిన యజమానిగా కంపెనీ స్థానాన్ని సుస్థిరం చేస్తుంది. సోనాలికా ట్రాక్టర్స్ వైస్ చైర్మన్ డాక్టర్ అమృాఎత్ సాగర్ మిట్టల్ ఈ కార్యక్రమానికి హాజరైనందుకు సిఎం మాన్ కు కృాఎతజ్ఞతలు తెలిపారు, హోషియార్ వూర్ లో సోనాలికా యొక్క తాజా రౌండ్ పెట్టుబడులు ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్ తయారీ కర్మాగారం యొక్క గర్వించదగిన యజమానిగా మా స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తాయి. ముఖ్యంగా పంజాబ్ లో కొత్త ప్రాజెక్టుల స్థాపనకు వీలుగా సింగిల్ విండో ఛానల్ ద్వారా ప్రభుత్వ సహకారం అసాధారణంగా ఉంది. ప్రయివేటు రంగం, ప్రభుత్వం మధ్య సహకార



ప్రయత్నాలు వ్యాపార వృద్ధికి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.సోనాలికా ట్రాక్టర్స్ డెవలప్మెంట్ అండ్ కమర్షియల్ డైరెక్టర్ అక్షయ్ సంగ్వాన్ మాట్లాడుతూ, కొత్త కాస్టింగ్ ప్లాంట్ సంవత్సరానికి లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ద్రవీభవన సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున మా హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణి నాణ్యత మరియు విస్తరణ పరంగా పెద్ద ప్రోత్సాహాన్ని పొందుతుంది. అత్యాధునిక జర్మన్ తయారీ కుంకెల్ వాగ్నర్ హై ప్రెజర్ మౌల్డింగ్ లైన్ ను కలిగి ఉన్న డీఆర్ ఏఎస్ ఫైన్ క్వాలిటీ కాస్టింగ్ ఉత్పత్తి ద్వారా ట్రాక్టర్ల నాణ్యతను పెంచడానికి సిద్ధంగా ఉంది అన్నారు.

# ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ,విద్యాపరంగా ఎదిగిన నాడే వారి హక్కులు కాపాడుకోగలరని , వారితోపాటు సమాజం అభివృాఎద్ధి చెందుతుందని మాజీ మంత్రి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొండు పుష్పలీల అన్నారు. మంగళవారం తెలంగాణ ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వురస్కరించుకొని బొగ్గులు కుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళా శక్తిని గుర్తించి గౌరవించినప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని శ్రీమతి ఈటెల జమున అన్నారు. ప్రముఖ సంఘ సేవకురాలు మరియు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ మాధవి లత ప్రసంగిస్తూ... సనాతన ధర్మం పట్ల మహిళలు అనుసరించిన విధానాల పట్ల మహిళలఅభివృాఎద్ధి సంక్షేమం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల వివరించి అందరి మన్నలను పొందారు . ఈ సందర్భంగా వివిధ రంగాలలో కృాఎషి చేస్తున్న మహిళలకు శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోలకం లక్ష్మినారాయణ ముదిరాజ్, వైస్ చైర్మన్ పగిడాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీ బీమా లక్ష్మణ్ ముదిరాజ్, జేఏసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి లింగాల వుష్పలత, ప్రధాన కార్యదర్శి నీరజ ముదిరాజ్, నగర శాఖ అధ్యక్షులు గుండు నరసింహ ముదిరాజ్ కార్యదర్శి వుల్కం ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృాఎతిక నృాఎత్య కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరుప్రాజెక్టులో సింగూర్ నుంచి ఖానాపూర్ వరకు ఉన్న 1200 ఎంఎం డయా పీఎస్సీ గ్రావిటీ మెయిన్ పైవు లైన్ లోని 350 ఎంఎం డయా స్లూయిస్ వాల్వ్ కు డ్యామేజీ జరిగింది. ఈ వాల్వ కు మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది.

ఈ పనులు తేది: 20.03.2024, బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు చేపడతారు. కావున ఈ 10 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

★1. ఓ అండ్ ఎం డివిజన్ 3 :★ షేక్ పేట్, టోలిచౌకి, గోల్కొండ, భోజగుట్ట రిజర్వాయర్ ప్రాంత పరిధిలో లో ప్రెజర్ సమస్య.

★2. ఓ అండ్ ఎం డివిజన్ 18 :★ గంకడిపేట్, కోకాపేట్, నార్సింగి, వుప్పాల గూడ, మణికొండ, ఖానాపూర్, నెక్నంపూర్, మంచిరేవుల.

కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదువుగా వాడుకోగలరని కోరడమైనది.

## నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది

## సంతోష్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నగిల శ్రీకాంత్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం మరింత అభివృాఎద్ధి చెందుతుందని సంతోష్ నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు నాగిల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం సంతోష్ నగర్ లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ...సాధారణ కార్యకర్త గా ఉన్న తనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని స్వయంగా కలవడం అదృాఎష్టంగా భావిస్తున్నట్లు సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నాగిల్లా శ్రీకాంత్ అన్నారు.దేశంలో మరోసారి మోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని దేశంలోనే బిజెపి ఎదురులేని శక్తిగా మారుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆ దరిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం బిజెపి విజయడంకా మోగిస్తుందన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు అభినందనలు తెలిపిన అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు ప్రారంభమైన సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మర్యాదవూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బబ్బూరి బిక్షపతి గౌడ్ తో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ .. పాపన్న విగ్రహ ప్రతిష్టకు ప్రభుత్వం స్థల సేకరణ చేయడం, నిధులు కేటాయించడం శుభ పరిణామం అని అన్నారు. కుల గణనకు కూడా గైడ్ లైన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజులలో బీసీ సంక్షేమ శాఖ, ఆర్టీసీలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాడని గుర్తు చేశారు. ఆర్టీసీలో 300 నూతన బస్సులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రణాళికలు రచించి అందరి మనసులను గెలుచుకున్నాడని చెప్పారు. విద్యావంతుడు, పని పట్ల నిబద్ధత కలిగిన మంత్రిగా కీర్తింపబడడం గౌడ నాయకులుగా తమకు ఆదర్శప్రాయమని అన్నారు. బీసీల సంక్షేమం కోసం పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్న నేతకు మనందరం అండగా నిలవాల్సిన అవసరం ఉందని అంబాల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వైభవంగా ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు





హైదరాబాద్, మార్చి 19, 2024: అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 3వ వుష్కర 36వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు పద్మవిభూషణ్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతుల ప్రత్యేక పర్యవేక్షణలో నిత్య హోమం, తిరువీది, మూర్తుల అభిశేక కార్యక్రమములు జరిగినాయి. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గోవర్ధనం భట్టాచార్య స్వామి వారి పరివారంచే కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ ఛైర్పర్సన్ శ్రీమతి ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది.

సూర్య

బుధవారం 20
మార్చ్ 2024

# తూప్రాన్ మండల సర్వసభ్య సమావేశం

## మండల వైస్ ఎంపీపీ శరణ్య రెడ్డి





తూప్రాన్ :మేజర్ న్యూస్ : తూప్రాన్ మండల కేంద్రంలోని మంగళవారం మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కార్యాలయం లో నిర్వహించారు, మండల వైస్ ఎంపీపీ శరణ్య రెడ్డి, ఆధ్వర్యంలో సమావేశం కొనసాగించారు మండల వైస్ ఎంపీపీ శరణ్య రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ పలు శాఖల అధికారులను గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గతంలో సర్పంచులు ఉన్నారు కాబట్టి ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావు స్పెషల్ ఆఫీసర్ అధ్వర్యంలో ప్రతి గ్రామములో శానిటేషన్ మురికి కాలువలు పలు అంశాలపై చర్చించారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సంతోష్ రెడ్డి, పంజాల వెంకటమ్మ, వివిధ శాఖల అధికారులు సమావేశం హాజరయ్యారు, విద్యుత్ శాఖ ఏ ఈ వరాల బాబు, పంచాయతీరాజ్ శాఖ ఏఈ మధు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చిరంజీవి, మండల పశువైద్య శాఖ లక్ష్మి, ఇరిగేషన్ ఏఈ అనురాధ, మిషన్ భగీరథ ఏఈ దివ్య ,మండల వ్యవసాయ శాఖ అధికారి గంగ మల్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామాలలో జరగవలసిన అభివృద్ధి గురించి అన్ని శాఖల అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు,

**దేశ వ్యాప్తంగా జాతీయ పోషణ మాసం సందర్భంగా ప్రతిజ్ఞ**

మండల సర్వసభ్య సమావేశంలో జాతీయ పోషణ మాసం గురించి ప్రతిజ్ఞ చేయించారు, ప్రతి మహిళలు ఆడపిల్ల విముక్తి చేస్తూ ప్రతి మహిళలను ఆరోగ్యవంతులను చేస్తానని పోషిక అభియాన్ ఆహారం ప్రతి ఇంటికి పరిశుభ్రంగా ఉండేటట్లు అందిస్తానని పోషణ మాసం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు, గర్భిణీలకు బలమైన ఆహార పదార్థాలు మంచినీళ్ల పోషక అభియాన్ దేశవ్యాప్తంగా జన చైతన్యంగా మారుస్తానని అందరూ ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రతిజ్ఞ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలి : ఎస్సై వెంకట్ రెడ్డి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని అన్ని గ్రామాలకు పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల నియమావళి అనుచరించాలని లేనియెడల చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సామాజిక మధ్యమాలో అనుచిత వ్యాఖ్యలు చేయరాదు. బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం మీరు మీ ప్రయాణంలో డబ్బులు ఎక్కడికైనా తీసుకువెళ్లాలనుకుంటే 50 వేల నగదు కంటే ఎక్కువ డబ్బులు తీసుకువెళ్లకూడదని ఒకవేళ తీసుకు వెళితే ఆ డబ్బులకు సరియైన ఆధారాలు ఉండాలన్నారు. ఇష్ట రాజ్యాంగ ఒక వ్యక్తి పైన పార్టీ పైన మతాలకు సంబంధించిన పోస్టులు వ్యక్తిగతంగా రాజకీయంగా గాని సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## రాయికోడ్ మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఒగ్గు విట్టల్



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒగ్గు విట్టల్ తో పాటు ఉపాధ్యక్షులుగా ఎన్ పండరి, ప్రశాంత్ లు ఎన్నికగా ప్రధాన కార్యదర్శిగా కే శంకర్, సహాయ కార్యదర్శిగా సాయిరాం, కోశాధికారిగా విట్టల్ రావు కులకర్ణి ఎన్నిక కాగా గౌరవ అధ్యక్షులుగా కే పెంటయ్య, సలహాదారులుగా టి రాములు, జి గోపాల్, కార్యవర్గ సభ్యులుగా హన్మంతు, రాజకుమార్, బాబురావులు ఎన్నికయ్యారు.

# బెక్కల్ రామలింగేశ్వర స్వామి ఆలయ. హుండీ లెక్కింపు



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి అలయంలో మంగళవారం సిద్దిపేట ఉమా పార్థివ కోటిలింగేశ్వర స్వామి ఆలయ పర్యవేక్షకుడు పి చంద్రకుమార్ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన హుండీతోపాటు అలయ ఉప అలయాలైన పోచమ్మ, ఆంజనేయస్వామి, దేవాలయాల ఉండి నుంచి ఈనెల 19 వరకు భక్తులు హుండీలో వేసిన కానుకలను లెక్కించారు. హుండీల ద్వారా వచ్చిన ఆదాయం 84,986 డిజిటల్ స్కానర్ల ద్వారా 6,247 ల ఆదాయం లభించింది. ఈ ఉండి ద్వారా వచ్చిన ఆదాయాన్ని దూల్మిట్ట మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకులో జమచేసి అలయ అభివృద్ధికి ఉపయోగించడం జరుగుతుందని ఆలయ ఈవో విశ్వనాథ్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విశ్వనాథ్ శర్మ, ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం, సభ్యులు ఇమ్మడి శోభ పురుషోత్తం రెడ్డి, ధరావత్ సరిరాం, చెన్నోజు బ్రహ్మచారి రాజాపేట మల్లేశం, స్వర్గం సాంబయ్య, ఆలయ అర్చకులు సిద్దాపురం శివప్ప, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, అలయ మాజీ చైర్మన్ నల్లగొప్పుల రాములు, పోలీస్ సిబ్బంది రత్న పర్షు, మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంకర రోడ్డుపై.. ఆటో బోల్తా

**–రోడ్డు పక్క పొలంలో కి దూసుకెళ్లిన ఆటో**



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:
కంకర రోడ్డుపై ఆటో అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లిన సంఘటన మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో మంగళవారం జరిగింది. బాధితుడు, ఆటో డ్రైవర్ కృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట విజయ డైరీ కి రోజు పాలసరపర చేస్తానన్నాడు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంతో రోడ్డుపై వాహనం నడపడం కష్టంగా మారిందని అన్నాడు. మంగళవారం మధ్యాహ్నం పాల సేకరణ కోసం వెళ్తుండగా కంకర రాళ్లతో ఆటో టైర్లు స్కిప్ కావడం వల్ల ఆటో రోడ్డు పక్కన ఉన్న వరి పొలంలోకి దూసుకెళ్లింది, అని చెప్పాడు వాన దారుడు.

## తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ గా తూర్పు నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ గా నిర్మల జగ్గారెడ్డి నియమితులైన సందర్భంగా సదాశివపేట పట్టణ మరియు మండల ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఓ ఫంక్షన్ హాల్ లో తూర్పు నిర్మల జగ్గారెడ్డి కి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ రాబోయే ఎన్నికల్లో మరింతగా కష్టపడి దేశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలందరూ పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మండలాధ్యక్షుడు సిద్ధన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఉప సర్పంచ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన...



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండల ఎంపీఓ శ్రవణ్ కుమార్ పై జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం మద్దూర్ ఎంపీడీవో రామ్మోహన్ తమ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ భోజన విరామ సమయంలో మండల పరిషత్ కార్యాలయంలో కోడేరు మండల ఎంపీఓ శ్రవణ్ కుమార్ పై జరిగిన దాడిని ఖండిస్తూ మద్దూరు మండల పరిషత్ కార్యాలయం ముందు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి శిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు 20 నుండి 22వ తేది వరకు నిర్వహించనున్నట్లు కమిటీ, ఆలయ నిర్వహకులు తెలిపారు. 22వ తేదీన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పరివార దేవతా మూర్తుల యంత్ర స్థాపన,శిలా విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు శానగొండ నరసింహచారి తెలిపారు.